
# కథ

-రాంపా

**పేరు చెప్పడానికి సిగ్గుపడేవాళ్లంటూ ఉంటే అందులో ఒకడు జటార్ఝూటధరం. తననా ఇరకాటంలో పెట్టింది ఎవరో కాదు జుట్టు ఉనికిని మరచిపోయిన తన బట్టతలే. తన తల మీద తనే ఎన్నో జోకులు వేసుకుని పైకి నవ్వి, నవ్వించి రాత్రి నిద్రోయే ముందు రోజూ నెత్తిమీద చేయి పెట్టుకుని మెత్తగా ఎంత దూరం సాగుతుందో కొలతలు చూసుకునేవాడు!**

తలపులకింత!
-రాంపా



అయితే ఇప్పుడు ఆ సిగ్గునీ నెత్తిమీద వెంట్రుకలు వెతికే చేతిపనుల్నీ పూర్తిగా వదిలేయగలిగాడు. అమెరికాలో జుట్టమ్ముకుంటే డాలర్లు ఇంట్లో దొర్లుతాయని ఎవరో చెబితే, నమ్మి బట్టతలకు కంచె వేసినట్లుగా ఉన్న కొద్ది జుట్టునీ కాలి పిక్కల దాకా పెంచి వీసా రాకపోవడంతో ఎవరో సవరాలు చేసేవాళ్లకు కోసిచ్చేశాడు.

''ఎండిపోయిన చెరువులో మొలిచిన పిచ్చిగడ్డిలా-అది వెనక వేలాడకపోతే ఏం గుండు చల్లగుండగా'' అని భార్యే అంటే ఓ రోజు సెలూన్‌కెళ్లాడు.

హేరే లేదు కటింగేవిటో అన్నట్లు చూశాడో ధోనీ అనుకరుడు. తన చూపుతోనే అతనికో కేశోపనిషత్ చెప్పి లోపలికెళ్లి సుఖాసనం మీద కూర్చున్నాడు. వెనకున్న అద్దం కొద్దిగా నిజం చెప్పి ధైర్యాన్నిచ్చింది.

''జుట్టు కత్తిరించడం మీ కళాప్రదర్శనకు మీ తల ఓ పరీక్షా వేదిక సార్'' అన్నాడు సెలూనతను.

''చాల్లే జోకు. నేను నీ సెలూన్‌కొచ్చేది కళ్లు మూసుకుని కత్తెర సౌండ్ వినడానికే'' అన్నాడు జటార్ఝూటం నవ్వుతూ.

''అయితే కళ్లుమూసుకోండి సార్'' అని పనికానిచ్చి పైసలు తీసుకుంటూ రిటన్ గిఫ్ట్‌లాగా ఓ మాటన్నాడు సెలూనతను. ''సార్ మీకు జుట్టే వుంటే వెండి తెర వెలుగు చూసేవారు'' అని. వినీ విననట్లు వచ్చేవాడు గానీ ఆ మాట తన బట్టతల మీద నాటుకుని మొక్క మొలిచింది.

★ ★ ★

''అదేంటండీ, మొక్కజొన్నపీచు నెత్తిమీద పెట్టుకుని ఒకటే మురిసిపోతున్నారు'' అంది జటార్ఝూటం భార్య శివానందలహరి.

''నేను బాత్‌రూంలో ఉంటే నీకెట్లా కనబడుతున్నానోయ్'' లోపల్నించి కేక పెట్టాడు.

''పీచు కట్టని లుంగీ మడతలో దాచుకుని వెళ్లారు కాబట్టే కనబడుతున్నార్లెండి'' జవాబిచ్చింది.

''ఇదెవరన్నా వింటే నవ్విపోతారు'' విసురుగా బయటికొచ్చి అన్నాడు.

''ఏది'' అడిగింది.

''భర్త స్నానం చేస్తుంటే భార్య వెంటిలేటర్ లోంచి తొంగి చూసిందంటే'' చెప్పాడు.

''మొక్కజొన్నపీచు - మీ వాలకమే అర్థం కావట్లేదు. ఈ వయసులో ఆ ముచ్చటేవిటో. మైండ్ సౌండేమన్నా మారిందా ఏంటి'' ఏ శృతిలో అయితే భర్త బెంబేలెత్తిపోతాడో ఆ ఎత్తు గొంతెత్తింది శివానందలహరి.

''ఏం లేదోయ్ విగ్గుపెట్టుకుంటే ఎలా ఉంటుందో చూసుకుందామని పిస్తే''

''మీకే అనిపించిందా ఎవరన్నా మీ మెదడులో దూరి అనిపించారా''

''నాకే అనిపించిందోయ్''

''ఆ సంగతి ముందే చెబితే నేను రోజూ చుట్టలు చుట్టి పడేసే జుట్టుని మీ నెత్తిమీద ఫెవికాల్ పూసి అంటించే దాన్నిగా'' అభిప్రాయాన్ని విసిరింది శివానందలహరి.

''నువ్వంతపని చేస్తావనే భయంతోనే బాత్‌రూంలో దూరా'' అన్నాడు.

''ఆపండి, వెనకటికి మీలాంటి పిచ్చోడొకడు నెత్తిమీద బొచ్చుకుక్కని పెట్టుకు తిరిగాడట''

''వామ్మో, అంతదాకా వెళ్లనులే ఈ ఆలోచ

నలను ఇంతటితో తుంచేస్తా, తెంచేస్తా'' అన్నాడు.

''కూకటి వేళ్లతో పీకి పడేయండి'' అరిచింది శివానందలహరి.

★ ★ ★

''ఏమైందే అక్కా! ఉన్నపళాన రమ్మని ఫోన్ చేశావ్'' అడిగింది భాగీరథి సూట్‌కేస్ పక్కన పెట్టి.

''మీ బావ తలలో ఏదో పురుగు తొలిచింది. నువ్వు కాస్త నా పక్క నుంటే ఆ పురుగు పామై నన్ను కాటేయకుండా కాపాడుతావని'' చెప్పింది శివానందలహరి.

''పురుగు లేదు, పాము లేదు'' అంది భాగీరథి.

''ఏం లేకుండానే ఏ కుర్రదో వెర్రిదో వెంటబడకుండానే మీ బావకి జుట్టు కోరికలు పుట్టుకొచ్చాయంటావా''

''నీ వెర్రిగాని ఈ రోజుల్లో ఏదో విధంగా జుట్టుందనిపించుకోడం చాలా మామూలు సంగతి. నువ్వేమో తెల్లజుట్టుకి నల్లటి రంగేసుకుని ఊరేగొచ్చు. బావ ఏదో సరదా పడి విగ్గేసుకుంటానంటే ఓ రాద్ధాంతం చేస్తున్నావు''

''నిన్నెందుకే పిలిచింది! నాకు బుద్ధి చెప్పడానికా''

''నాకంతే అనిపిస్తుంది''

''నా బుద్ధి బుద్ధిగానే ఉంది. మీ బావకే ఎక్కడో వంకర తిరిగింది. వెల్డింగ్ చేయాలేమో చూడు''

''వెడ్డింగు పని నీకు-వెల్డింగ్ పని నాకా, సరే ఏం చేస్తాం'' అంది భాగీరథి నవ్వుతూ.

★ ★ ★

''జటార్ఝూధరంగారున్నారండీ''

''లేరండీ''

''మీరెవరండీ''

''నేనాయన మరదలునండీ''

''మీ అక్కయ్యగారున్నారాండీ''

''ఎవరయ్యా నువ్వు బావ ఇంట్లో లేడని చెప్పింతరువాత కూడా అక్కయ్య గురించి అడుగుతావా. మర్యాద మారుతుంది ఏమనుకున్నావో''

''సరే తల్లీ. మీ బావ ఉన్నప్పుడే వస్తా''

''ఎందుకే ఆ పెద్దమనిషినలా బెదిరించి పంపించావు'' అడిగింది శివానందలహరి ఎదురై.

''పెద్దమనిషా ఏమన్నానా, ఎవరో పోకిరీ వెధవ''

''నన్ను పిలవకపోయావా''

''నీ దాకా ఎందుకని నేనే పెటిల్ చేశాలేవే''

''ఎవరో ఏంటో, తీసుకున్న అప్పు తీర్చడానికి వచ్చినవాడో ఏంటో''

''అదేవిటే బావ ఈమధ్య వడ్డీ వ్యాపారాలు చేస్తున్నాడా ఏమిటి''

''అది కూడానా. కనీసం అతనెవరో పేరడిగినా బావుండేదే అని''

''ఎందుకైనా మంచిదని అతని ఫోటో నా సెల్లులో నొక్కాలే. ఇదిగో''

''ఇదేవిటే! నువ్వేదో నా కాపురం నిలబెడతావని పిలిస్తే మీ బావనే నువ్వు గుర్తుపట్టలేదంటే ఏం చేయాలే ఇంక. ఈ సర్టిఫికెట్‌తో ఆయనేం రెచ్చిపోతారో ఏంటో'' ఫోటో చూసి ఘొల్లుమంది శివానందలహరి .

''ఊరడిల్లవే ఊరడిల్లు''

★ ★ ★

''బావా! ఇదంతా ఎందుకు నువ్వే చెప్పు. ఈ ఫోటోలో ఉంది నువ్వేనా. నువ్వు కానీ ఏ నువ్వోనా'' అడిగింది భగీరథి.

''నేనానో కాదో నేను చెప్పే ముందు. నువ్వెవరనుకుంటున్నావు. మీ అక్క ఎవ్వరనుకుంటున్నది''

''కాదని నేను అవునని అక్క''

''ఇప్పుడు నన్నేం చేయమంటావు?''

''అవునో కాదో చెప్పడమే''

''అవునంటే నువ్వు బాధపడతావు కాదంటే మీ అక్క బాధపడుతుంది''.

''చాల్లెండి. మీ తిరకాసు మాటలు. ఇదిగో చూడవే మా పెళ్లప్పటి ఫోటో. దీంతో పోల్చి చూడవే'' చూపించింది శివానందలహరి.

''అవునే అచ్చం బావలాగానే ఉన్నాడు'' అంది భాగీరథి.

''మీరేమన్నా అనుకోండి నేను మాత్రం కాదు'' తేల్చేశాడు జటార్ఝూటం.

''ఆ అంతేకాదని వాదించి ఏ ఊరేగుతారో ఊరేగండి'' ఈసడించింది శివానందలహరి.

''అదా! అనుమానాభియోగాభిమానం! అయితే చూడు ఈ క్షణం నేను గడపదాటితే ఒట్టు. ఉద్యోగం మానేసి ఇంట్లోనే కూచుంటా'' నిర్ధారించి చెప్పాడు జటార్ఝూటం.

''అంత పని చేయకు బావా! అక్కయ్యకు నేనే ఏదోలా సర్ది చెబుతాగా'' బతిమిలాడింది భాగీరథి.


★ ★ ★

ఏదో షాపింగంటే భార్యామరదళ్లతో దగ్గర్లో ఉన్న సూపర్ డూపర్ మార్కెట్ కొచ్చాడు జటార్ఝూటం. అక్కడే తను విగ్గు తీసుకున్నాడు. సేల్స్‌మన్ ఎక్కడ విగ్గు ప్రస్తావన తెస్తాడేమోనన్న భయంతో తోచిన వంక చెప్పి బయటే నించున్నాడు. వంక చెప్పడంతో భర్త తడబాటును ఆలోచిస్తూ లోపలికెళ్లింది శివానందలహరి చెల్లెలితో.

చకచకా పని పూర్తిచేసుకుని బయటి

## లక్కీ వేదిక

**లారెన్స్ నటించి-దర్శకత్వం వహించిన 'ముని' సినిమా తమిళ ఒరిజినల్ కన్నా తెలుగు అనువాదం మంచి సక్సెస్‌ని సాధించిందనేది ట్రేడ్ వర్గాల కథనం. అలాంటి సినిమా ద్వారా తెరకి పరిచయం అయిన వేదికకి తమిళంలో అవకాశాలతోపాటు తెలుగులోనూ వస్తున్నాయి. కల్యాణ్‌రామ్ హీరోగా సముద్ర దర్శకత్వంలో నిర్మాణం కానున్న చిత్రంలో వేదిక హీరోయిన్‌గా నటించవచ్చని లేటెస్ట్ న్యూస్. చూడ్డానికి రిచా (నువ్వేకావాలి)లాగా కనిపించే వేదిక- తెలుగులో చాన్సులు రావడం పట్ల తెగ సంబరపడిపోతోంది.**



కొచ్చింది.

''ఏం పనో ఏంటో బజార్లో కూలబడ్డారు. ఆటోని పిలవండి మా షాపింగయింది'' ఆర్డరేసింది శివానందలహరి.

ఆటోని రెడీ చేసి అటుగా నుంచున్న జటార్ఝూటాన్ని చూడనే చూశాడు సేల్స్‌మన్.

ప్యాకెట్లు ఆటోలో పెట్టి ఎక్కే సమయంలో అన్నాడు ''సార్. మీకు విగ్గు బాగా సూటయింది'' అని - అంతే.

రుసరుసలతో బుసలుకొడుతూ ఇంటికొచ్చింది.




★ ★ ★

''చూశావు కదే. నా కొంపలో దీపం ఆర్పేసి ఏ కొంపలో వెలిగించడానికో కుట్ర పన్నుతున్నారు. ఎంత అబద్ధానికి ఒడిగట్టారో కదా'' బావురుమంది శివానందలహరి.

''ఉండవే. ఒకటే విరుచుకుపడతావు. నీ అల్లరితో బావకి నిజంగానే విరక్తి పుట్టి ఏదో అఘాయిత్యం చేసేట్టున్నాడు'' అంది భాగీరథి.

''లేకపోతే ఏంటే, మనం ఇంత గగ్గోలు పెడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు రిమోట్ వత్తుతూ ఏవేవో ఛానెళ్లు తిప్పుతున్నారు'' అంది శివానందలహరి.


''నువ్వెంద చెప్పు బావ ముఖంలో అలజడి గానీ ఆందోళన గానీ ఇసుమంత కూడా లేదు. నువ్వే లేనిపోనివి ఊహించుకుని కంగారు పడుతున్నావు, పెడుతున్నావు'' అంది భాగీరథి.

''సర్లేవే! పిల్లలు బాగా చదువుకుని పైకి రావాలని నేను పూజలు పునస్కారాలు చేస్తుంటే ఆయన ఎర్రచేతిగా పట్టుబడ్డా నువ్వు మీ బావనే వెనకేసుకొస్తున్నావు. నేరం చేసిన వాడికీ చూసిన వాడికీ ఒకటే శిక్షట నీ యిష్టం''

కన్నీళ్లు తుడుచుకుంటూ వెళ్లి పక్కమీద

## హృతిక్ ధూమ్‌ధామ్

'క్రిష్', 'ధూమ్-2' సినిమాలతో టాప్ హీరోగా నిలిచిన హృతిక్ రోషన్ ఈ ఏడాది ఆదాయం పన్ను చెల్లింపులోనూ టాప్‌గా నిలిచాడు. బాలీవుడ్ తారలందరిలోకీ హృతిక్ చెల్లించిన పన్నే ఎక్కువగా వుందిట. 2006-2007 సంవత్సరానికిగాను హృతిక్ 15 కోట్ల రూపాయల ఇన్‌కంటాక్స్ కట్టాడని బాలీవుడ్ సమాచారం. అతని తర్వాతి స్థానం అమితాబ్‌దిట (14.5 కోట్లు) ఆ తర్వాత షారుఖ్ ఖాన్ (14 కోట్లు). బాలీవుడ్ నుంచి దాదాపు 400 కోట్ల ఆదాయం పన్ను ఈ ఏడాది వసూలైందిట.



అలకేసింది శివానందలహరి.

''అక్కా తొందరగా రావే టీవీలో బావ కనిపిస్తున్నాడు. విగ్గు పెట్టుకుని ఎంత బాగున్నాడో'' దుప్పటి లాగి అక్కను పిలిచింది భాగీరథి. ఒక్క గంతులో వచ్చి టీవీకి అంటుకుపోయింది శివానందలహరి.

★ ★ ★

తన ఇష్టమైన సీరియల్లో భర్తను చూసిన మురిపెం ఎంతోసేపు నిలువలేదు.

''చెల్లి అంటూ ఆ అమ్మాయినంత గట్టిగా పట్టుకోవాల్సిన అవసరం ఉందా'' అంది శివానందలహరి భర్తను నిలదీస్తూ.

''నటన అంటే డైరెక్టర్ ఎలా చెబితే అలా చేయాలి మరి'' అన్నాడు జటార్ఝూటం.

''ఎన్నో టేకుల్లో ఒకే అయింది బావా ఆ షాట్'' చిలిపిగా అడిగింది భాగీరథి.

''టేకులేవిటే'' ఆదుర్దాగా అడిగింది శివానందలహరి.

''అదో కలప సామగ్రిలే'' అన్నాడు పిచ్చి చూపులు గాల్లోకి విసురుతూ తన ఇంట్లోనే షూటింగ్ చేయాల్సి వస్తుందనే ప్రమాదాన్ని ఊహించని జటార్ఝూటం.

★ ★ ★

''మిరపకాయ బజ్జీ అనడానికి బదులు మిరకపాయ బజ్జీ అని మీరనడం ఆ ఒక్క మాటకు పది టేకులు. ఆ చెల్లిని మీరు పది సార్లు దగ్గరకు తీసుకోవడం'' కసిరింది శివానందలహరి.

''నేనేం కావాలని చేయలేదు'' పక్క చూపులతో అన్నాడు జటార్ఝూటం.

''చేయలేదు. ఆ చెల్లిని చూడగానే మీ నాలిక మెలిక పడింది. అంతే. ఇక చాలు. వేషాలు మానండి. ఉన్న ఉద్యోగం మంచిగా చేసుకోండి చాలు''

''కలిసొస్తే కలలు నిజం చేసుకోవచ్చోయ్'' అని ఏదో గొణిగాడు జటార్ఝూటం.

''నిజమేనే అక్కా ఈ రోజుల్లో అన్నింటికీ డబ్బే కదా కావాల్సింది.''

''అందుకేనేమో ఆ డైరెక్టరు నా చేతులు పట్టుకుని ''మీరెంత అందంగా ఉన్నారు. ఆడవాళ్లంత సహజంగా మగవాళ్లు నటించడం తక్కువ'' అని కబుర్లు చెప్పాడు'' అంది శివానందలహరి.

''ఆ!'' అని గిలగిల్లాడాడు జటార్ఝూటం.

ఆ రాత్రి నిద్రలో ''వద్దు మనకీ వేషాలొద్దు. పిల్లల చదువే ముఖ్యం'' అని జటార్ఝూటం కలవరిస్తూంటే నవ్వుకుంది శివానందలహరి.

☆